శ్రీ సరస్వతీ ప్రార్థన.

౧. క్షోణితలంబునన్ సుదురు సోకఁగ మ్రొక్కి నుతింతు నైకత
శ్రేణికిఁ జంచరీకచయసుందరవేశికి కృష్ణతామర
శ్రేణికిఁ దోయజాతభవచిత్రవశీకరణైకవాణికిన్
వాణికి నక్షదామశుకవారిజపుస్తకరమ్యపాణికిన్.

౨. తల్లీ నిన్నుఁ దలంచి పుస్తకము చేతం బూనితిన్ నీవు నా
యుల్లంబందునె నిల్చి జృంభణముగా నుక్కుల్ సుశబ్దంబు శో
భిల్లం బల్కుము నాదువాక్కునను సంప్రీతిన్ జగన్మోహినీ
పుల్లాబ్జాక్షి సరస్వతీ భగవతీ పూర్ణేందుబింబాననా.

శ్రీమద్భాగవతగ్రంథప్రణేత యగు వ్యాసమహర్షి ప్రార్థన.

౩. ప్రాంశుపయోధరస్థలతనుభ్రాజితు నుజ్జ్వలదండధారుఁ బిం
గాంశుజటాచ్ఛటాధరుఁడు నాగమపుంజపదార్థతత్త్వని
స్సంశయకారుఁ గృష్ణమృగచర్మకృతాంబరకృత్యు భారతీ
వంశవివర్ధనుం ద్రిదశవందితు పాత్యవతేయుఁ గొల్చెదన్.

శ్రీమద్భాగవతాఖ్యోపజ్ఞ యగు శుకమహర్షి ప్రార్థన.

౪. సమునిన్ దైత్యదనుమ్ము నిశ్చర్యయుఁ దైసన్న్యాసి యై యొంటిఁబో
వ మహాధీతి నొపెలారుమార యగు నన్ వ్యాసుండు నీరంగ వృ
క్షములుం నన్నయతం బ్రతిస్వనులు సక్కం జేసి ము న్నట్టిభా
తమయున్ మ్రొక్కెద బాదరాయణిఁ గవీంద్రాగ్రణిన్ ధీమణిన్.

శ్రీమద్భాగవత ప్రార్థన.

౫. వేదకల్పద్రుమవిగళిత మైనట్టి, సుఖసుధాద్రవముల మొదలి యున్న
భాగవతపురాణఫలరసాస్వాదన, పరవిఁ గనుఁడు రసికభావవిదులు.

౬. లలితస్కంధముఁ గృష్ణమూలము శుకాలాపాభిరామంబు మం
జులశాఖాన్వితముఁ బ్రసన్నగుణవస్త్వక్షేయముఁ బ్రవరో
జ్జ్వలవృత్తంబు మహాఫలంబు విమలవ్యాసాలవాలంబు నై
వెలయున్ భాగవతాఖ్యకల్పతరు భవ్యస్వర్గిజక్షేయ మై.

౭. నిగమములు వేయి చదివిన, సంగమంబులు గావు ముక్తిసంగత్వంబుల్
సుగమంబు భాగవత మను, నిగమంబుఁ బఠింప ముక్తినిలయము బుధా.

౮. అతిరహస్య మైనపారిజాతకరంబు, మనుజుఁ డెవ్వఁడేని మాపు లేపు
జాల భక్తితోడఁ జదువుఁ దా సంసార, దుఃఖరాశి బాసి తొలఁగి పోవు.

Scanned by CamScanner

నను లగుచున్నారు. కాఁబట్టి యట్టిసందేహనివృత్తి చేయుటచే నఖిలాస్మదీయజనుల
నుల్లసింపఁ జేయందలంచి శ్రీకృష్ణావతారకాలనిర్ణయప్రతిపాదకగ్రంథంబులం
దెలుపఁ బడి యుండెడుప్రమాణవచనాభిప్రాయములఁబట్టి సర్వగ్రంథసామరస్యంబు
గలుగునట్లు విశదముగా నీదిగువఁ దెలుపుచున్నాము.

శ్రీకృష్ణావతారకాలనిర్ణాయకప్రమాణవచనార్థవిచారము.

శ్రీమద్భాగవతమునందు దశమంబునం గలతృతీయాధ్యాయమునందుఁ దెలుపఁబడి
యుండెడు శ్రీకృష్ణమూర్త్యావిర్భావకాలప్రతిపాదక ప్రమాణవచనములు.

శ్లో. అథ సర్వగుణోపేతః కాలః పరమశోభనః, యర్హ్యేవాజనజన్మర్క్షం శాంతర్క్షగ్రహతారకమ్
మందం మందం జలధరా జగర్జు రనుసాగరమ్, నిశీథే తమ ఉద్భూతే జాయమానే జనార్దనే.

ఈశ్లోకద్వయమునందు బ్రథమశ్లోకంబున "అజనజన్మర్క్షమ్" అనుటచే
రోహిణీనక్షత్రమనియు, రెండవశ్లోకమున "నిశీథేతమ ఉద్భూతే" అనుటచేతఁ జీఁ
టితోఁ జేరియుండెడు నిశీథకాలమనియుఁ దెలియఁబడుచున్నది. ఈమీఁదఁ జెప్పిన
రోహిణీనక్షత్రనిశీథకాలములు గాక తక్కినయుగ వర్ష ఋతు మాస పక్ష తిథులు
మొదలయినవి యేమియు నీభాగవతమున నుండునారాయణావతారఘట్టంబునం
దెలుపఁబడియుండలేదు.

హరివంశమునందుఁ బూర్వభాగములోగలఁ ౫౨వ యధ్యాయమునందలి
ప్రమాణవచనములు.

యోగమాయాం ప్రతి విష్ణూక్తిః.

శ్లో. తతోఽహం సంభవిష్యామి దేవకీజఠరే శుభే, గర్భే త్వయా యశోదాయా గంతవ్య మవలంబి
తమ్. ప్రావృట్కాలే చ నభసి కృష్ణాష్టమ్యా మహం నిశి, ఉత్పత్స్యామి నవమ్యాంచ ప్రసూ
తిం త్వ మవాప్స్యసి.

ఈశ్లోకద్వయంబునందు "ప్రావృట్కాలే" అనుదానివలన వర్షర్తు వనియు
"నభసి" అనుదానివలన శ్రావణమాస మనియు "కృష్ణాష్టమ్యాం నిశి" అనుటవల
నఁ గృష్ణపక్షాష్టమినాఁటిరాత్రిపూఁట యనియు దెలియఁబడుచున్నది. మఱియు
"నవమ్యాంచ ప్రసూతిం త్వ మవాప్స్యసి" అనువాక్యార్థమును వక్ష్యమాణహరి
వంశ గ్రంథోదాహృతప్రమాణవచనస్థ మగు "యా మేవ రజనీ కృష్ణో జజ్ఞే వృష్ణి
కులే ప్రభుః, తా మేవ రజనీంకన్యాం యశోదాదేవ్యజాయత" అనువచనార్థంబును
సమరసపెట్టి యాలోచింపఁగా నవమీవిద్ధ గల యష్టమి శ్రీకృష్ణజననతిథి యనితెలి
యఁబడుచున్నది.

తస్మిన్నే వాధ్యాయే—యోగనిద్రాం ప్రతి శ్రీమన్నారాయణోక్తిః.

శ్లో. అర్ధరాత్రేకరిష్యామిగర్భ మోక్షంయథాసుఖమ్, అష్టమస్యతుమాసస్యజాతా వావాంతత స్సమమ్.
అహంయశోదాంయాస్యామిత్వం దేవీంయాహి దేవకీమ్, ఆవయోర్గర్భవ్యత్యాసేకంసోగచ్ఛతిమూఢ

౫౩ అధ్యాయే.—

శ్లో. యస్మిన్నహని దేవేశం గర్భే చాధత్త దేవకీ, యశోదాసి సమాదత్తగర్భం తదహ రేవ హి.
విష్ణోశ్శరీరతాంనిద్రాం విష్ణోర్నిద్రేశకారిణీమ్, గర్భకాలేత్వసంపూర్ణే వ్యష్టమే మాసి లేప్త్రియా.

Scanned by CamScanner

[illegible]

[illegible] వాక్యాయ,—

[illegible]

ఈ వచనార్థమును గ్రహించి సమగ్రముగా జేయుటవలన భాగవత విష్ణుపురాణ ప్రతిపాదిత మాస ఋతు పక్ష నక్షత్ర తిథి వార్ష్ణేయులు మాత్రమే కాక జనకము నాథ్యము అభిజ్ఞత్వనియు, దేవకీయందు సంగర్భంబులం దేకరాత్రియందే శ్రీకృష్ణ యోగమాయ లున్నగించిరనియు, అష్టమియు నవకాల మసంపూర్ణమగు నష్టమ దివసముగా నుండె నవియు, ఆ ఘట్టసంపూర్ణకాలంబున జనియించినందునే శ్రీకృష్ణమూర్తి యతని జనకోత్పత్తికాలంబున లోకుల వాడుకప్రకారము పన్నవత్రముల నుండుడియుండెనవియు, అత్తఱి మాతృగృహంబున దేజరిల్లెను నా శ్రీకృష్ణుండు ప్రాగ్దిశ్మయమితశిరస్కుండును, పశ్చిమదిగ్వ్యాప్తపాదయుగుండును నై యుండె నవియు నిట్టి విశేషార్థంబులు దెలియఁబడుచున్నవి.

శ్రీమద్భాగవతైకాదశస్కంధంబునం గలపదాధ్యాయమున నుండు శ్రీకృష్ణమూర్తి జీవిత కాలనిర్ణాయక ప్రమాణవచనము శ్రీకృష్ణంప్రతి బ్రహ్మాది దేవోక్తి.

[illegible]. యదువంశేఽవతీర్ణస్య భవతః పురుషోత్తమ, శరచ్ఛతం వ్యతీయాయ పంచవింశాధికం విభో.

ఈ వచనమునందుండు "భవతః పంచవింశాధికం, శరచ్ఛతం, వ్యతీయాయ" అనువచనముల చేత బ్రహ్మాది దేవతలు శ్రీకృష్ణుని వైకుంఠమునకు రమ్మని పిలువవచ్చిన కాలమునందు నమ్మహాపురుషునికి జనన ప్రభృతిగతసంవత్సరములు ౧౨౫ అని తెలియఁబడుచున్నది. విష్ణుపురాణమునందు నీక్రమంబుననే చెప్పఁబడియున్నది. అదెట్లనిన:-

విష్ణుపురాణము, అంశము-౫-అధ్యాయము-౨౫-శ్రీకృష్ణంప్రతి ఇంద్రప్రేషిత దేవమాట క్ష.

[illegible] వస్వశ్వినుదు బాదిత్యరుద్ర సాధ్యాదిభిస్సహ, విజ్ఞాపయతి శక్రస్త్వాం తదిదం శ్రూయతే ప్రభో. [illegible] త్వాదిహాగతాన్ త్వాం భువో భారావతారితం, త్వయా సనాథా త్రిదశాభవన్తి దివి వృతః. పంచవింశత్యుత్తరశతం శతాని శరదాం గతమ్, ఇదానీం గమ్యతాం స్వర్గో భవతే యది రోచతే.

ఈ వచనములయందు దెలుపఁబడిన "పంచవింశత్యుత్తరశతం శతాని శరదాం గతమ్" అనువాక్యము చేత ౧౨౫ సంవత్సరములు జరిగినవి యని తెలియఁబడుచున్నది. వారివంశాదిగ్రంథములయం దీక్రమంబుననే తెలుపఁబడియున్నవి. గ్రంథ ప్రసిద్ధిచేత నాగ్రంథప్రమాణవచనంబుల విస్తృతి బ్రకాశింపఁజేయ లేదు.

శ్రీమద్భాగవతైకాదశస్కంధమునం గలపదాధ్యాయములో నుండు శ్రీకృష్ణమూర్తి నిర్యాణకాల ప్రతిపాదక ప్రమాణవచనములు.

[illegible]—[illegible] భిక్షుకోఽప్యేకాం ధ్రుతిం యాచ్ఛతి యస్తితి [illegible] తాయాంమతాయాం [illegible] తాయాంమతాయాం, శిరస్యాధిశయానస్య కరాఽపరిహతాత్మనః.

Scanned by CamScanner

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

ఈ పద్యమునందు "శతతః పంచవింశాధికం, శరచ్ఛతం, వ్యతీయాయ" అనుపదములచేత బ్రహ్మాది దేవతలు శ్రీకృష్ణుని వైకుంఠమునకు రమ్మని పిలువవచ్చిన సమయమునందు నష్టమహాపురుషులకు జనన ప్రగతిగతసంవత్సరములు ౧౨౫ అని తెలియఁబడుచున్నది. విష్ణుపురాణమునందు సీక్రమంబునను చెప్పఁబడియున్నది. అదెట్లనిన:-

విష్ణుపురాణము, అంశము-౫-అధ్యాయము-౨౭-శ్రీకృష్ణుని ప్రతిజ్ఞ ప్రేషితజీవనము-౫ శ్లో.

[illegible]

ఈ పద్యములయందు తెలుపఁబడిన "పంచవింశత్యధికం శతం శరచ్ఛతం" అనువాక్యము చేత ౧౨౫ సంవత్సరములు జరిగెను అని తెలియఁబడుచున్నది. మాగధశాతకర్ణి గ్రంథములయందు క్రమంబునను తెలుపఁబడియున్నది. గ్రంథ సంగతిచేత నాగ్రంథప్రమాణవచనంబుల సిద్ధిఁ బ్రకాశింపఁబడుటలేదు.

శ్రీమద్భాగవతమహాపురాణము నందలి నవమస్కంధాధ్యాయమునందు

శ్రీకృష్ణుని నిర్యాణానంతరము ప్రమాణవచనము.

[illegible]

Scanned by CamScanner

నిష్కృష్టాభిప్రాయం బఖిలజనులకుఁ గరతలామలకముగాఁ దెలియఁబడు నట్లు
వివరించుచున్నాము.

ద్వాపరయుగపరిమిత సంవత్సరములు ౮౬౪౦౦౦ లలో ౮౬౩౨౪ సంవ
త్సరములు, ౪ నెలలు, ౨౧ దినము, గత మయినకాలమునందలి శ్రీముఖసంవ
త్సరశ్రావణబహుళనవమీవిద్ధాష్టమియందు రాత్రి నిశీథకాలంబున వృషభలగ్న
మునందు సంభవించిన సర్వోత్తమం బగునభిజిన్ముహూర్తంబున శ్రీమదాదినారా
యణపరబ్రహ్మమూర్తి లీలాగృహీతశరీరుం డయి దేవకీదేవిగర్భంబున నర్భకుం డయి
యుదయించెను. అట్టియుదయకాలంబునఁ బ్రాదక్షిణ్యయమితశిరస్కుండును, బశ్చిమ
దిగ్విన్యస్తపాదయుగళుండును, జతుర్బాహుండును, శంఖచక్రాద్యాయుధధరుం
డును, నధికతేజఃపుంజదీపితసూతికాగృహుండును నై పద్మపత్రంబుల శయనించి
తేజరిల్లుచుండెను. అమ్మహాత్ముం డావిర్భావంబు నొందిన మీఁదఁ దెలిపిన శ్రీముఖసంవ
త్సరశ్రావణబహుళాష్టమి మొదలుకొని లీలామానుషవిగ్రహంబుఁ దాల్చి భూలో
కంబునుండిన సంవత్సరంబులు ౧౩౫౫ ను, నెలలు ౭ ను, దినములు ౧ యును గా
నున్నవి. అప్పురుషోత్తముండు లీలామానుషవిగ్రహంబు వదలి మరల వైకుంఠంబు
ప్రవేశించినకాలంబు కలియుగాదిమసంవత్సరం బగుప్రమాదిసంవత్సరచైత్రశుద్ధ
ప్రతిపన్నాళగువాసర మగుచున్నది. బార్హస్పత్యమానరీతిని శ్రీకృష్ణావతారసంవత్స
రము పూర్తిగ నిర్యాణసంవత్సరము ఖర. అట్టిజగదీశ్వరునినిర్యాణానంతరము గత
సంవత్సరంబులపరిమితి ౫౧౧౯ గా నున్నవి. శ్రీకృష్ణమూర్త్యావిర్భావదినంబునం జే
సమీపఘటికలలో యశోదాదేవిగర్భంబున యోగమాయ జనించెను గాన యోగ
మాయ శ్రీకృష్ణానుజన్మ యని తెలియఁదగినది.

ఇదియునుంగాక నిఖిలాస్మదీయజనులకు నిత్యక్షేమము గలుగఁ జేసెడువి
ద్యాభివృద్ధి నొందుటకు ముఖ్యసాధనంబులుగా నుండుసద్గ్రంథపరిష్కరణతత్పరు
లగు నావిపత్క్రియలయందు బ్రవర్తించి యుండెడుసత్సజాతీయు లగుజనులచే
నత్యంతపరిశ్రమంబునం బరిష్కరింపం బడెడుసద్గ్రంథంబులఁ బఠించుటవలనఁ
గలిగెడుసానందంబు ననుభవించుచున్నట్టి పురుషులు కృతజ్ఞులై యీక్రమంబునకే యస్మ
దీయసద్గ్రంథంబులభివృద్ధినొందుట కత్యంతసాహాయ్యంబు సేయుటయం దపరిమితా
సక్తి నొంది యుండవలయు నని నిఖిలసజ్జనసద్విద్యావైదుష్యాభివర్ధనైకపరాయ
ణుం డగునారాయణుని నిరంతరంబు బ్రార్థించుచున్నారము.

ఇట్లు,

వావిళ్ల. రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్.

Scanned by CamScanner